**పత్రికాప్రకటన** **కాకినాడ, అక్టోబర్ 24, 2019.**

**పల్స్ పోలియో ఇమ్యూనైజేషస్ లో జిల్లా కు జాతీయ స్థాయి అవార్డు**

**అక్టోబర్ 31వతేదీన అవార్డు ప్రధానం.**

రాష్ట్రంలోని తూర్పు గోదావరి, నెల్లూరు జిల్లాల్లో 90 శాతం పైగా పల్స్ పోలియి ఇమ్యూనైజేషన్ చేపట్టం ద్వారా జాతీయ స్థాయిలో అవార్డుకు ఎంపికయ్యాయి. ఈ మేరకు నేషనల్ హెల్త్ మిషన్ డైరెక్టరు మనోజ్ జహలాని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి ఎల్.వి.సుబ్రహ్మణ్యంకు ఒక లేక రాస్తూ ఈ విషయాన్ని తెలిపారు. భారత దేశంలో 1994 లో మొదలైన పల్స్ పోలియో ఇమ్యూనైజేషన్ ప్రోగ్రాం 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా భారత ప్రభుత్వ వైద్య కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అక్టోబరు 31వ తేదీన న్యూఢిల్లీలో నిర్వహించే ఈ అవార్డుల ప్రధానోత్సవానికి రాష్ట్రంలోని తూర్పు గోదావరి, నెల్లూరు జిల్లా కలక్టర్లు , జిల్లా వైద్యఆరోగ్య శాఖాధికారులు, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారులు హాజరుకావాలని ఆ లేఖలో తెలిపారు. జిల్లాలో యూనివర్సల్ ఇమ్యూనైజేషన్ ప్రోగ్రాం ద్వారా 90 శాతంపైగా చంటి పిల్లలకు వ్యాక్సీన్ వేయడం ద్వారా ఈ అవార్డులకు ఎంపికయింది. 2017-18 సంవత్సరంలో విస్తృత స్థాయి మిషన్ ఇంద్రధనుష్ ఇమ్యూనైజేషన్ కార్యక్రమం 90 శాతం పై బడి అమలు చేసినందుకు ఈ అవార్డు ప్రకటించడం జరిగిందన్నారు. జిల్లాకు ఈ అవార్డు ప్రకటించడం పట్ల జిల్లా కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి గురువారంనాడు కాకినాడ జిల్లా కలక్టరు ఛాంబరు లో డియంహెచ్ఓ బి.సత్యసుశీల , జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డి.మల్లిక్ ను అభినందించారు.

( సమాచార శాఖ చే జారీ )